सत्यमेव जयते

# జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు

## నిర్వహణ కరదీపిక




**తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి**

**తెలంగాణ ప్రభుత్వం**

**హైదరాబాద్**



# జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు

## నిర్వహణ కరదీపిక



జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ
చెన్నై

తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి
హైదరాబాద్

## రూపొందించినవారు:

డా. రవిశంకర్ ధుపల్లి, డా. జాకీర్ హుస్సేన్, డా. థామ్సన్ సి జేకబ్, ఈశ్వర్ సి. పూజార్, డా. ఎన్. గాయత్రి షాన్‌బాగ్


## కృతజ్ఞతలు

ఈ కరదీపిక రూపొందించడంలో విశేష సూచనలు, అమితమైన ప్రోత్సాహాన్ని అందించిన డా. బాలకృష్ణ పీసుపాటి గారికి (చైర్మన్, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ) మా కృతజ్ఞతలు. మాకు ఎల్లప్పుడూ మార్గదర్శనం చేస్తూ, మద్దతునిస్తున్న శ్రీ సి. అచలేందర్ రెడ్డి గారికి (సెక్రటరీ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ) మా ధన్యవాదాలు. డా.పి. థమిజోలి గారికి, డా.వి.ఎ. నంబిగారికి మా కృతజ్ఞతలు.



## నిరాకరణ

వీలైనంత మేరకు యోగ్యమైన సమాచారాన్ని అందించడానికి ప్రయత్నించాము. ఏదైనా తప్పు దొర్లినా, ఎక్కడైనా పొరపాటు జరిగినా అది ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదు, అసమంజసమైనదీ కాదు.


## చిత్రకారుడు

శ్రీ. ఇళయ భారతి, శ్రీ విల్సన్

వర్లి ఆర్ట్ – నీతి జతార్ కులకర్ణి

## డిజైన్, లేఅవుట్

ఎన్. బాలసుబ్రమణి, జాతీ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ


అన్ని హక్కులు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకి చెందుతాయి.

© NBA, 2013



## ప్రింటర్స్

### గాయత్రి గ్రాఫిక్ పాయింట్

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్–44

సెల్: 9246272581, 040–66772580

e-mail : gayatrigraphicpoint@gmail.com

# ముందుమాట

భారతదేశంలో జీవవైవిధ్య చట్టాన్ని అమలు పరిచేందుకు కీలకమైన సంస్థాగత యంత్రాంగం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు (Biodiversity Management Committees). ఈ కమిటీలు స్థానికమైనవి, చట్టపరమైనవి. చట్టప్రకారం అనేక బాధ్యతలు ఉన్న కమిటీలివి. సంరక్షణ, సుస్థిర వినియోగం వంటి ఉద్దేశాలను నెరవేర్చేందుకు, వినియోగం నుంచి లభించే ప్రయోజనాలను న్యాయంగానూ, సమానంగానూ పొందేలా చూసేందుకు ఏర్పాటు చేయబడ్డ కమిటీలివి.

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, విభిన్నమైన హక్కుదారులను సంప్రదించి, స్థానికంగా జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు మరింత మెరుగుగా పనిచేసేందుకు మార్చి 2013లో మార్గదర్శకాలు రూపొందించింది.

యు.ఎన్.డి.పి, యు.ఎన్.ఇ.పి - జి.ఇ.ఎఫ్ వారి మద్దతుతో కొనసాగుతున్న ప్రాజెక్టులకు అనుబంధంగా రూపొందించబడిన ఈ కరదీపిక - జీవవైవిధ్య యాజమాన్య కమిటీల (బి.ఎం.సి.లు) పట్ల అవగాహనని పెంచేందుకు, ఈ మార్గదర్శకాలని స్థానికంగా అమలు చేయడానికి ఉపకరిస్తుంది.

P. Balak

చెన్నై
సెప్టెంబర్

**బాలకృష్ణ పీసుపాటి**
**చైర్మన్,**
జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ



# విషయ సూచిక


| క్రమ సంఖ్య | అంశం | పుట |
|---|---|---|
| 1. | జీవవైవిధ్య చట్టం, 2002 మరియు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ. | 1 |
| 2. | జీవవైవిధ్య చట్టాన్ని అమలు చేసే ంత్రాంగం | 2 |
| 3. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు అంటే (BMC) ఏమిటి? | 3 |
| 4. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు | 4 |
| 5. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల కూర్పు | 5 |
| 6. | చైర్‌పర్సన్ ఎంపిక, పదవీకాలం | 6 |
| 7. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పదవీకాలం | 7 |
| 8. | గ్రామ స్థాయి ఇతర కమిటీలతో జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏకీకరణము | 8 |
| 9. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటులో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పాత్ర | 9 |
| 10. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర, బాధ్యతలు | 10 |
| 11. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల సమావేశాల నియమాలు | 12 |
| 12. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల కార్యాచరణ ప్రణాళిక | 13 |
| 13. | జీవవైవిధ్య చట్టం గురించి, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల గురించి సామర్థ్య పెంపు | 14 |
| 14. | ప్రజా జీవవైవిధ్య (PBR) రిజిస్టర్ రూపకల్పన | 15 |
| 15. | ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ రూపకల్పనకి నిధి | 16 |
| 16. | సాంకేతిక మద్దతు బృందం (TSG) ఏర్పాటు, దాని పాత్ర | 17 |
| 17. | ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల భద్రత, సమాచారం | 18 |
| 18. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ప్రకారం ఆమోద ప్రక్రియ | 19 |
| 19 | నిధులు | 20 |
| 20 | స్థానిక జీవవైవిధ్య నిధి (LBF), ప్రయోజనాలు | 21 |
| 21. | స్థానిక జీవవైవిధ్య నిధి నిర్వహణ, పర్యవేక్షణ | 22 |
| 22. | ప్రయోజనాలను పంచుకునే పద్ధతులు | 23 |
| 23 | జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలు ( BHS) | 24 |
| 24. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు ప్రోత్సాహకాలు అనుబంధాలు | 25 |
| | సంకేతాక్షరాలు | |

# అనుబంధాలు


| క్రమ సంఖ్య | అంశం | పుట |
|---|---|---|
| 1. | గ్రామ పంచాయితీ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా | 28 |
| 2. | మండల స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా | 30 |
| 3. | జిల్లా పంచాయతీ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా | 32 |
| 4. | మునిసిపల్ కౌన్సిల్‌లో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా | 34 |
| 5. | మునిసిపల్ కార్పోరేషన్‌లో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా | 36 |
| 6. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సమావేశాల మినట్స్ నమోదు చేసే నమూనా | 38 |
| 7. | జీవవైవిధ్య యాజమాన్య కమిటీ వార్షిక నివేదికల నిర్దిష్ట రూపం నమూనా | 39 |
| 8. | జీవవైవిధ్య వనరులను ఉపయోగించుకునేందుకు వైద్యులకు, ప్రాక్టీషనర్లకు నిర్దిష్ట రూపం | 40 |
| 9. | జీవవైవిధ్య వనరుల అందుబాటు, సమ్మతించిన సంప్రదాయిక విజ్ఞానాన్ని నమోదు చేసే నిర్దిష్ట రూపం | 41 |
| 10. | ఖర్చుల పట్టీ ధ్రువపత్రం | 42 |
| 11. | రసీదు | 43 |
| 12. | చెక్కు / డ్రాఫ్ట్ రిజిస్టర్ | 44 |
| 13. | బిల్ రిజిస్టర్ | 45 |
| 14. | నగదు చెల్లింపు ధ్రువపత్రం | 46 |
| 15. | చెక్కు చెల్లింపు ధ్రువపత్రం | 47 |
| 16. | ధ్రువపత్రాల రిజిస్టర్ | 48 |
| 17. | నగదు పుస్తకం | 49 |
| 18. | బ్యాంక్ నిల్వల సమన్వయ పట్టిక | 50 |
| 19. | జర్నల్ పుస్తకం | 51 |

# 1 జీవవైవిధ్య చట్టం, 2002 మరియు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

జీవవైవిధ్య సంరక్షణ, వనరుల సుస్థిర వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలను సముచితంగా, సమ పంపకం చేసేందుకు గాను భారత పార్లమెంటు ద్వారా 2002లో జీవవైవిధ్య చట్టం (BD Act) రూపొందించబడింది. జీవవైవిధ్య చట్టాన్ని అమలు పరిచేందుకుగాను 2003లో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (NBA) ఏర్పడింది. ఈ సంస్థ చట్టబద్ధమైనది, స్వతంత్ర్యమైనది. సదుపాయాలను కల్పించడం, నియంత్రించడం, సలహాలు ఇవ్వడం ఈ సంస్థ విధులు.

# 2 జీవవైవిధ్య చట్టాన్ని అమలు చేసే యంత్రాంగం

జీవవైవిధ్య చట్టం ఓ వికేంద్రీకృత మూడంచెల వ్యవస్థల ద్వారా పనిచేస్తుంది. మొదటిది చెన్నై కేంద్రంగా ఉండే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రెండవది రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర జీవవైవిధ్య మండలి, మూడవది స్థానిక స్థాయిలో (ఉదాహరణకి గ్రామం / మండలం / జిల్లా / మునిసిపల్ కౌన్సిల్ / మునిసిపల్ కార్పోరేషన్) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ (బి.ఎం.సి).



# జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు (బీఎంసీ) అంటే ఏమిటి? 3

జీవవైవిధ్య చట్టంలోని సెక్షన్ 41 ప్రకారం ప్రతీ స్థానిక సంస్థ తన పరిధిలో - జీవవైవిధ్య సంరక్షణ కోసం, సుస్థిర వినియోగం కోసం, జీవవైవిధ్యాన్ని - అంటే ఆవాసాలను రక్షించడం, నేల జాతులను కాపాడడం, జానపద రీతులను, వృక్షజాతులను, పెంపుడు జంతువులను, మేలురకపు జంతుజాతులను, సూక్ష్మ జీవుల వంటి విషయాలను గ్రంథస్థం చేయటానికి, జీవవైవిధ్యానికి సంబంధించిన జ్ఞానాన్ని కాలక్రమంలో వ్రాయటానికి ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు స్థానికంగా చట్టబద్ధమైనవి.



# 4 జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు

ఆదివాసులు, అణిచివేతకి గురైన సంఘాలతో అందరు హక్కుదారులను కలుపుకుపోతూ సంప్రదింపుల ప్రక్రియ ద్వారా జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయాలి. స్థానిక సామాజిక సంఘాలు (CSOs) సాంకేతిక మద్దతు బృందాలు (TSGs) ద్వారా వీటిని నడిపించాలి. ఇందుకోసం రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్య కార్యదర్శి (ఎస్‌బిబి మెంబర్ సెక్రటరీ) అనుమతి పొందాలి, స్థానిక సామాజిక సంఘాలు, సాంకేతిక బృందాల సహకారంతో జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు, విధి నిర్వహణకు అవసరమైన నిధులను కేటాయించాలి.



# జీవవైవిధ్య యాజమాన్య కమిటీల కూర్పు 5

జీవవైవిధ్య చట్టంలోని సెక్షన్ 41 ప్రకారం, ఇంకా తెలంగాణ జీవవైవిధ్య నిబంధనలు 2015లోని 22వ నిబంధన ప్రకారం జీవవైవిధ్య కమిటీలో ఒక చైర్ పర్సన్ ఉండాలి, స్థానిక సంస్థలచే నియమించబడిన ఆరుగురు సభ్యులు ఉండాలి. వారిలో కనీసం మూడోవంతు మహిళలై ఉండాలి. షెడ్యూలు తెగలు/షెడ్యూలు కులాలకు చెందినవారు 18% ఉండాలి. సభ్యులను మూలికలు గురించి తెలిసినవారి నుంచి, వ్యవసాయదారుల నుంచీ, వసూలు చేసేవారి నుంచీ, కలప కాకుండా ఇతర అటవీ ఉత్పత్తులు అమ్మేవారి నుంచీ, మత్స్యకారుల నుంచీ, ఇతర సంఘాల నుంచీ, సంఘ సేవకుల నుంచీ, విద్యావేత్తల నుంచీ తీసుకోవాలి. వీరే కాకకుండా, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు తగినవిధంగా సేవలందించవచ్చని స్థానిక సంస్థలు భావించిన వ్యక్తులను / ప్రతినిధులను సభ్యులుగా చేర్చవచ్చు. వీరంతా ఆయా స్థానిక సంస్థల భౌగోళిక పరిధిలో నివాసం ఉండాలి, ఓటర్ల జాబితాలో నమోదయి ఉండాలి.



# 6 చైర్‌పర్సన్ ఎంపిక, పదవీకాలం

జీవవైవిధ్య యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే వ్యక్తి కమిటీలో సభ్యులై ఉండాలి, స్థానిక సంస్థ చైర్‌పర్సన్ (గ్రామాలలో పంచాయితీలు, పట్టణాలు / నగరాలలో మునిసిపాలిటీ లేదా కార్పోరేషన్) నేతృత్వంలో జరిగే సమావేశంలో ఈ ఎన్నిక జరగాలి. ఎన్నికలో అభ్యర్థులకి ఓట్లు సరిసమానంగా వస్తే స్థానిక సంస్థల చైర్‌పర్సన్‌కి నిర్ణాయక వోటు ఉంటుంది. జీవవైవిధ్య యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ పదవీకాలం స్థానిక సంస్థకు చైర్‌పర్సన్‌గా కొనసాగినంత కాలం వుంటుంది. జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సమావేశాలకు స్థానిక శాసన సభ్యులు లేదా శాసనమండలి సభ్యులు, స్థానిక పార్లమెంటు సభ్యులు ప్రత్యేక అతిథులుగా హాజరుకావచ్చును.



# 7 జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పదవీకాలం

ఒకసారి జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పడిన తర్వాత, దాని విధులు వెంటనే ప్రారంభం అవుతాయి, 12 నెలల కాలంలో కొన్ని విధులను పూర్తి చేయాల్సి ఉంటుంది. జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటుకు ఉద్దేశించిన మూలధనం ఒకవేళ ఖర్చు కాకపోతే, తర్వాత ఉపయోగించుకోవచ్చు. మంజూరయిన నిధులలో 50% నిధులను తమ వద్దే ఉంచుకునేందుకు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు అనుమతి ఉంటుంది. దానిపై వచ్చే వడ్డీతో తమ కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు. జీవవైవిధ్య యాజమాన్య కమిటీ పదవీకాలం ఐదు సంవత్సరాలు. అయితే తదుపరి కమిటీ నియామకం జరిగేవరకూ ప్రస్తుత కమిటీ పనిచేస్తుంది.



# 8 గ్రామస్థాయి ఇతర కమిటీలతో జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏకీకరణము

జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులను – స్థానిక సరిస్థితులకు అనుగుణంగా, సహభాగ అటవీ/సహజ వనరుల నిర్వహణ కమిటీల నుంచీ, ఉద్యానకృషిలో అనుభవం ఉన్నవారి నుంచీ, వైద్య, నాటు వైద్యుల వంటి సంప్రదాయక చికిత్సకుల నుంచీ, గ్రామ జీవశాస్త్రజ్ఞుల నుంచీ, ఆదివాసీలనుంచీ తీసుకోవాలి. జీవవైవిధ్య యాజమాన్య కమిటీలో సభ్యులుగా ఉండదగ్గ వ్యక్తుల జాబితాను రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు అందించాలి. ప్రస్తుతం పదవిలో ఉండి, ప్రభుత్వం యొక్క వివిధ ఆదేశాల ప్రకారం ఏర్పడి, చట్టబద్ధమైన అధికారాలు కలిగి ఉన్న కమిటీల సభ్యుల నుంచీ కూడా జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులను ఎంపిక చేయవచ్చు.



# 9 జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటులో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పాత్ర

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తన వంతుగా, రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ద్వారా జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు కోసం ప్రారంభ నిధిని (Start - up grant) అందిస్తుంది. ఖర్చుల పట్టిక (స్టేట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్, రసీదు), వినియోగ ధృవీకరణ పత్రం (యుటిలైజేషన్ సర్టిఫికెట్), అందుకున్న తర్వాత రాష్ట్ర జీవవైవిధ్య మండలి విడతల వారీగా నిధులను విడుదల చేయాలి. పెట్టిన ఖర్చులకు, బిల్లుల ప్రతులను తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రారంభ నిధిని ఒకే ఒకసారి ఇస్తారు. ఈ క్రింద సూచించిన విధంగా ఆ నిధిని వివిధ స్థాయిలలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటుకు ఉపయోగించాలి:

| క్రమ సంఖ్య | అంశం | గ్రామస్థాయి (రూ. లలో) | బ్లాకు స్థాయి | జిల్లా స్థాయి |
|---|---|---|---|---|
| 1 | బ్యాంకు ఖాతా తెరవగానే | 10,000 | 13,344 | 16,600 |
| 2 | స్టేషనరీ, ఇతర ఆఫీసు పరికరాల కొనుగోలు | 15,000 | 20,000 | 25,000 |
| 3 | సమావేశాల నిర్వహణ (ఏడాదికి 4 సమావేశాలు) | 3,000 | 4,000 | 5,000 |
| 4 | సాధారణ జీవవైవిధ్యంపై బి.ఎం.సీలకు/గ్రామ పంచాయితీలకు ఒకసారి శిక్షణ | 7,000 | 9,328 | 11,740 |
| 5 | జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు | 25,000 | 33,328 | 41,660 |
| | **ప్రారంభ నిధి (మొత్తం)** | **60,000** | **80,000** | **1,00,000** |

# 10 జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర, బాధ్యతలు

జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర, బాధ్యతలు ఈ క్రింది విధంగా ఉంటాయి

- ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లు రూపొందించడం
- జీవ వనరులను సంరక్షించడం, సుస్థిరంగా వినియోగించడం
- స్థానిక జీవవైవిధ్యాన్ని పర్యావరణపరంగా పునరుద్ధరించడం
- స్థానిక జీవవైవిధ్యపు సమస్యలపై – మేధో సంపత్తి హక్కులపై, సంప్రదాయక జ్ఞానంపై – రాష్ట్ర జీవవైవిధ్య మండలికి, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకి సరైన ప్రతిపుష్టి అందించడం.
- వారసత్వ వృక్షాలు, జంతువులు / సూక్ష్మజీవులు, పవిత్ర తోపులు, పవిత్ర జల వనరులు మొదలైన జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలను నిర్వహించడం.





- వాణిజ్య మరియు పరిశోధనా అవసరాల కోసం జీవ వనరులు మరియు లేదా సంబంధిత సంప్రదాయిక విజ్ఞానం యొక్క లభ్యతని నియంత్రించడం.
- జీవ వనరులను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వలన లభించే అనుభవమాత్రాధికారాలను పంచుకోవడం.
- ఆర్థికంగా విలువైన సంప్రదాయిక మొక్కల / పశు జాతులను సంరక్షించడం.

  జీవవైవిధ్యంపై అవగాహన కల్పించడం.
- జీవ సాంస్కృతిక ఒడంబడికను రూపొందించే ప్రక్రియను సిద్ధం చేసి, గ్రంథస్థం చేయడం.
- సుస్థిర వినియోగం, ప్రయోజనాల పంపకం
- ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లలో నమోదు చేసే సంప్రదాయిక విజ్ఞానాన్ని సంరక్షించడం.

# 11 జీవవైవిధ్య యాజమాన్య కమిటీల సమావేశాల నియమాలు

జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఒక ఏడాది కాంలో కనీసం నాలుగు సార్లు సమావేశమవ్వాలి. అంటే కనీసం మూడు నెలలకి ఒక్కసారైనా సమావేశం జరుపుకోవాలి. సమావేశాలు చైర్‌పర్సన్ అధ్యక్షతన జరగాలి. అతడు / ఆమె అందుబాటులో లేనట్లయితే, సమావేశంలో ఉన్న సభ్యులచే ఎన్నుకోబడిన సభ్యుడు అధ్యక్షత వహిస్తారు. ఉద్యోగరీత్యా సభ్యులైన వారు కాకుండా చైర్‌పర్సన్‌తో కలిపి కనీసం ముగ్గురు ప్రతీ సమావేశానికి ఉండాల్సిన కోరం సమావేశపు మినట్స్ / నివేదికని రూపొందించి స్థానిక సంస్థ / జిల్లా నోడల్ అధికారికి అందించాలి. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ రూపొందించిన మార్గదర్శకాలలో నిర్ణీత రూపంలో మినట్స్ రాసే పద్ధతి, మీటింగ్ రిజిస్టర్లు నిర్వహించుకునే పద్ధతి, రిజిస్టర్లో సమాచారం నింపే పద్ధతి, చర్చల నమోదు, ప్రవేశపెట్టిన తీర్మానాలు, ఆడిట్ మొదలైన అంశాలలో నమూనాలు ఉంటాయి, అవి జీవవైవిధ్య యాజమాన్య కమిటీ స్థాయిలో ప్రక్రియలను గ్రంథస్థం చేయడంలో ఉపకరిస్తాయి.



# జీవవైవిధ్య యాజమాన్య కమిటీల కార్యాచరణ ప్రణాళిక 12

ప్రతీ జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఈ క్రింది అంశాలపై దృష్టి పెడుతూ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలి.

- జీవ-వనరులను సంరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలు
- జీవవైవిధ్య యాజమాన్య కమిటీల సిబ్బదికి శిక్షణ అవసరాలు
- భౌగోళిక సూచి (జియోగ్రాఫికల్ ఇండికేటర్స్ GI) నమోదు కోసం సంభావనీయమైన వస్తువుల జాబితా రూపొదించడం.
- ఔషధ మొక్కలు, ఇంకా సంప్రదాయిక విజ్ఞానానికి సంబంధించిన అంశాలకి చెందిన స్థానిక జీవవైవిధ్యాన్ని సుస్థిరంగా ఉపయోగించుకునేందుకు ఓ సూక్ష్మ ప్రణాళికని తయారు చేసుకోవటం.



# 13 జీవవైవిధ్య చట్టం గురించి, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల గురించి సామర్థ్య పెంపు

జీవవైవిధ్య యాజమాన్య కమిటీల సామర్థ్యం పెంచే అభ్యాసాల కోసం ఈ క్రింది ప్రాముఖ్యాతా అంశాలు సూచించబడ్డాయి.

- ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లు రూపొందించడం
- జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పరిపాలన ప్రకియలు
- పద్దుల నిర్వహణ
- మేధో సంపత్తి హక్కుల సమస్యలు
- లభ్యత, ప్రయోజనాల పంపకం, కేటాయింపులు
- రుసుము, విధింపు
- కార్యాచరణ ప్రణాళికలు, ప్రాజెక్టు రిపోర్టులు, వార్షిక నివేదికలు రూపొందించడం. జీవవైవిధ్యానికి సంబంధించిన అన్ని చట్టాలు, నిబంధనలపై అవగాహన కల్పించడం.



# జీవవైవిధ్య ప్రజా రిజిస్టర్ (PBR), రూపకల్పన. 14

జీవవైవిధ్య చట్టం 2002 ప్రకారం, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు తప్పనిసరిగా ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లని నిర్వహించాలి. ఈ రిజిస్టర్‌లో స్థానికంగా లభ్యమయ్యే జీవ వనరుల (జంతు/వృక్ష జాతులు) సమగ్ర సమాచారాన్ని, వాటి ఔషధ తత్వాలని, ఇతర ప్రయోజనాలను, సంప్రదాయిక విజ్ఞానాన్ని పొందుపరచాలి. ప్రస్తుతం అధికారులు విస్తృతంగా వాడుతున్న ఈ ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ రూపకల్పన విధానాలను జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తయారుచేసింది. ఇది చాలా వివరణాత్మకంగా ఉంటుంది. విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులైన వ్యక్తుల సాయంతో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సేకరించే సమాచారాన్ని భద్రపరిచేందుకు రకరకాల పట్టికలతో కూడిన నిర్ణీత రూపాలను అందిస్తుంది. అవసరమనుకుంటే, వీటిని జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు సాంకేతిక మద్దతు బృందంతో / రాష్ట్ర జీవవైవిధ్య మండలి నిర్ధారించుకోవాలి. ఈ సమాచారాన్ని తగిన విధంగా భద్రంగా ఉంచాలి. జీవవైవిధ్య చట్టం ప్రకరణల ప్రకారం – లభ్యత, ప్రయోజనాల పంపకాలకు సంబంధించి ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ చాలా కీలకమైన పత్రం.



# 15 ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ రూపకల్పనకి నిధి

వివిధ స్థాయిలలో ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ రూపకల్పనకి కేటాయించబడిన నిధులు

| క్రమ సంఖ్య | అంశం | గ్రామస్థాయి (రూ.లలో) | బ్లాకు స్థాయి (రూ.లలో) | జిల్లా స్థాయి (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ రూపకల్పన నిమిత్తం రాష్ట్ర జీవవైవిధ్య మండలికి కేటాయించిన మొత్తం | 15,000 | 20,000 | 30,000 |
| | **మొదటి దశ** | | | |
| 2 | అవగాహన/ పి.ఆర్.ఎ అభ్యాసం | 5,000 | 10,000 | 15,000 |
| 3 | నైపుణ్యం పెంపుదల/ ఫీల్డ్ విజిట్/సమావేశాలు | 10,000 | 10,000 | 20,000 |
| 4 | ప్రాథమిక సమాచారం సేకరణ | 20,000 | 20,000 | 35,000 |
| | **రెండవ దశ** | | | |
| 5 | డాటా ప్రాసెసింగ్/ డాక్యుమెంటేషన్/డ్రాఫ్టింగ్ | 20,000 | 30,000 | 40,000 |
| 6 | ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ ముద్రణ ఖర్చులు | 10,000 | 20,000 | 30,000 |
| 7 | పారితోషికం/సాంకేతిక మద్దతు బృందానికి/ సిబ్బందికి ప్రయాణ ఖర్చులు రోజువారి బత్యం | 25,000 | 25,000 | 40,000 |
| 8 | ఇతర ఖర్చులు | 10,000 | 15,000 | 20,000 |
| | **మొత్తం** | **1,15,000** | **1,50,000** | **2,30,000** |

# సాంకేతిక మద్దతు బృందం (TSG) ఏర్పాటు, దాని పాత్ర 16

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు సహాయం చేయటానికి, రాష్ట్ర జీవవైవిధ్య మండలి సాంకేతిక మద్దతు బృందాలను (TSG) ఏర్పాటు చేయాలి. సాంకేతిక మద్దతు బృందాలను జిల్లా స్థాయిలో, అటవీశాఖ, వ్యవసాయశాఖ, ఉద్యానకృషి విభాగం, పశువైద్య శాఖ, మత్స్యశాఖ, విద్యా పరిశోధనా సంస్థలు, స్వతంత్ర్య ప్రతిపత్తి కల జిల్లా స్థాయి సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మూలికా వైద్యులు మొదలైన వారి నుంచి ఎంపిక చేసుకుని సాంకేతిక మద్దతు బృందాన్ని ఏర్పరచాలి. యోగ్యమైన స్థాయిలో (రాష్ట్ర/ప్రాంతీయ/జిల్లా) ఏర్పడిన సాంకేతిక మద్దతు బృందాలు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు – రుసుము వసూలు, ప్రయోజనాల పంపకం, వారసత్వ ప్రాంతాల నిర్వహణ, పవిత్రమైన తోపులు, జలవనరులకు సంబంధించి సహాయం చేస్తాయి. అంతేకాకుండా, ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్‌లో నమోదు చేసే జంత/వృక్షజాలం పేర్లు, వాటి సంప్రదాయిక విజ్ఞానానికి సంబంధించిన సమాచారాన్ని ధృవీకరించడంలోనూ, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు సహాయపడతాయి. తమ ప్రాంత పరిధిలోకి వచ్చే సముదాయాల సంరక్షణ పద్ధతులలో కూడా సహకరిస్తాయి.



# 17 ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల భద్రత, సమాచారం

ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్‌ను అత్యంత భద్రంగా ఉంచాలి, అందులోని సమాచారాన్ని అవసరాన్ని మించి బహిరంగం చేయకూడదు. ముఖ్యంగా బయటివారితో వ్యవహరించేటప్పుడు, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా, రాబోయే ప్రయోజనాల విలువని బట్టి నడుచుకోవాలి. జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు – జీవ వనరుల లభ్యత, మంజూరయిన సంప్రదాయిక విజ్ఞానం వివరాలు, వసూలు చేసిన రుసుము, పొందిన ప్రయోజనాలు, వాటిని పంచుకున్న విధానం మొదలైన అంశాలతో రిజిస్టర్‌ని నిర్వహించాలి. ఈ రిజిస్టర్ నిర్వహణ చైర్‌పర్సన్ లేదా వారు నియమించిన వ్యక్తి అధీనంలో ఉండాలి.



# జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ప్రకారం ఆమోద ప్రక్రియ 18

జీవవైవిధ్య యాజమాన్య కమిటీల భౌగోళిక పరిధిలోని జీవ వనరుల వినియోగానికి సంబంధించి, వాటి విజ్ఞానానికి సంబంధించి ఏ నిర్ణయమైనా తీసుకునేటప్పుడు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థను, రాష్ట్ర జీవవైవిధ్య మండలిని, స్థానిక జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను సంప్రదించాలి. అంతేకాకుండా జీవవైవిధ్య చట్టం ప్రకారం, లభ్యత, ప్రయోజనాల దరఖాస్తులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు కూడా స్థానిక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని సంప్రదించాలి. ఒకే జిల్లాకి చెందిన జీవవైవిధ్య యాజమాన్య కమిటీల మధ్య వివాదాలు వస్తే, జిల్లా మెజిస్ట్రేట్/జిల్లా పంచాయితీల ముఖ్య కార్య నిర్వహణాధికారి / నోడల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్ళాలి.



# 19 నిధులు

వాణిజ్య ప్రయోజనాల కోసం, తమ భౌగోళిక పరిధిలోని జీవ వనరుల లభ్యతకి, వినియోగానికి సంబంధించి ఎవరినుంచి అయినా జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు రుసుము వసూలు చేయవచ్చు.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఈ క్రింద చెప్పిన విధంగా నిధులు సమకూర్చుకోవచ్చు.

- జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండలి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అప్పుగానూ లేదా నిధులను పొందవచ్చు, ఇంకా విరాళాల ద్వారా, భారత ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలు, కేంద్రానికి, రాష్ట్రానికి చెందిన ఇతర మండలిలు, సంస్థలు, కార్పోరేట్ సంస్థల నుంచి నిధులు స్వీకరించవచ్చు.
- ఫీజు, రాయల్టీలు, ఇంకా ఇతర జమలు

పై రెండు విభాగాల నిధులకు ప్రతి జీవవైవిధ్య యాజమాన్య కమిటీ విడివిడిగా బ్యాంకు ఖాతాలు నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర జీవవైవిధ్య మండలి సిఫార్సు ప్రకారం జీవవైవిధ్య యాజమాన్య కమిటీల వ్యవహారాలను పర్యవేక్షించడం కోసం నోడల్ అధికారులను నియమించవచ్చు.

# 20 స్థానిక జీవవైవిధ్య నిధి (LBF), ప్రయోజనాలు

జీవవైవిధ్య చట్టం సెక్షన్ 43 (1) ప్రకారం, ఏదైనా స్వయం పరిపాలనా సంస్థ పని చేస్తున్న చోట రాష్ట్ర ప్రభుత్వంతో ప్రకటించబడిన ప్రతి ప్రాంతంలోనూ స్థానిక జీవవైవిధ్య నిధిని ఏర్పాటు చేయాలి. ఈ నిధిని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ వసూలు చేసే రుసుములతోనూ, రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండలి అందించే గ్రాంటు నుంచి సమకూర్చుకోవచ్చు. ఈ నిధి నిర్వహణకు యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం సూచిస్తుంది. ఈ నిధిని ఆయా స్థానిక సంస్థల భౌగోళిక పరిధిలో జీవవైవిధ్య సంరక్షణకు, అభివృద్ధికి వినియోగించాలి. జీవవైవిధ్య సంరక్షణకి సంబంధించి, ప్రమేయం ఉన్న అన్ని సముదాయాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ నిధిని ఉపయోగించాలి.



# 21 స్థానిక జీవవైవిధ్య నిధి నిర్వహణ, పర్యవేక్షణ

స్థానిక జీవవైవిధ్య నిధి నిర్వహిస్తున్న వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా, ప్రతి ఆర్థిక సంవత్సరం నిర్ణీత సమయంలో గత సంవత్సరంలో తమ కార్యకలాపాల పూర్తి వివరాలతో కూడిన వార్షిక నివేదికను రూపొందించాలి. స్థానిక జీవవైవిధ్య నిధి నిర్వహిస్తున్న వ్యక్తి రాష్ట్ర అకౌంటెంట్ జనరల్‌తో సంప్రదించి నిర్ణయించిన పద్ధతిలో పద్దులను కూడా నిర్వహించి, అడిట్ చేయించాలి. ఆడిట్ చేయించిన ఎకౌంట్లు, ఆడిటర్ల నివేదికను, వార్షిక నివేదిక ఒక ప్రతిని సంబంధిత స్థానిక సంస్థకు అందించాలి. స్థానిక సంస్థ తమ ప్రాంతంపై అధికారం కలిగి ఉన్న జిల్లా మేజిస్ట్రేట్‌కు వీటిని పంపుతుంది.



# ప్రయోజనాలను పంచుకునే పద్ధతులు 22

జీవవైవిధ్య చట్టం ప్రకారం, ప్రయోజనాల పంపకం అంటే, ప్రయోజనాలను (ద్రవ్య, ద్రవ్యేతర) సముచితంగా, సమ న్యాయంగా పంచుకోవటం. జీవ వనరులు, వాటి సహ ఉత్పాదనలు, నూతన ఆవిష్కరణలు, వాటి వినియోగానికి సంబంధించిన పద్ధతులు, వర్తింపు, జ్ఞానం – వీటిని పరస్పరం ఆమోదించిన షరతులు (మ్యూచువల్లీ ఆక్సెప్టెడ్ టరమ్స్ MAT), ఇంకా ఇతర నిబంధనల ప్రకారం ఉపయోగించదలచిన వ్యక్తికీ, స్థానిక సంస్థలకూ, ప్రయోజనం కలిగే వ్యక్తులకు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం లభించే ప్రయోజనాలను సమానంగా పంచుకోవడం.

ఈ ప్రయోజనాలను ఈ క్రింది విధంగా పంచుకోవచ్చు:

- మేధో సంపత్తి హక్కులపై ఉమ్మడి స్వామ్యం మంజూరు చేయడం
- సాంకేతికత బదలాయింపు
- ప్రయోజనం పొందే వ్యక్తులు ఉండే ప్రాంతంలో, వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు గాను – ఉత్పత్తి, పరిశోధన, అభివృద్ధి యూనిట్లను నెలకొల్పండం.
- జీవవైవిధ్య రంగంలో పరిశోధన, అభివృద్ధి, బయో సర్వే, జీవ వనరుల వినియోగం కోసం కృషి చేస్తున్న శాస్త్రజ్ఞుల సంఘాన్ని, ప్రయోజనం పొందే వ్యక్తులను కూటమిగా చేయడం.
- ప్రయోజనాలు పొందుతున్న వ్యక్తుల హక్కుల పరిరక్షణ కోసం వెంచర్ కాపిటల్ ఫండ్ ఏర్పాటు చేయడం.
- దవ్య, ద్రవ్యేతర ప్రయోజనాలు

# 23 జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలు (BHSs)

జీవవైవిధ్య చట్టం సెక్షన్ 37 ప్రకారం జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలను ఏర్పాటు చేయవలసి ఉంటుంది. విశిష్టమైన, పర్యావరణ పరంగా సున్నితమైన జీవావరణం ఉండే ప్రాంతాలు, అత్యధిక విలక్షణత, అరుదుగా ఉండే / అంతరించిపోతున్న జీవజాలం, కీలకమైన జీవజాలం, పరిణామశీల జీవజాతులు, పెంపుడు జంతువుల క్రూర జాతులు / పూర్వజాతులు లేదా వాటి అనుబంధ జాతులు ఉండే ప్రాంతాలను జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలుగా గుర్తించాలి. నేలలో శిలాజాలు ఉండే ప్రదేశాలు, సాంస్కృతిక, నైతిక, సౌందర్య విలువలు కల్గి ఉండి, మానవ సంబంధం ఉన్న / లేని ప్రదేశాలను సక్రమంగా కాపాడుకోవటం కోసం ఆయా ప్రాంతాలను జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలుగా ప్రకటిస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలు రాజపత్రం విడుదల చేసి జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలను ఏర్పరుస్తాయి.



# 24 జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు ప్రోత్సాహకాలు

స్థానిక సంస్థలను సంప్రదించి, జీవవైవిధ్యపరంగా ప్రాముఖ్యత గలిగిన ప్రాంతాలను గుర్తించి జీవవైవిధ్య వారసత్వ ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తాయి. జీవవైవిధ్యపరంగా ప్రాముఖ్యత గలిగిన ప్రాంతాలను సంరక్షించేదుకుగాను జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు ప్రోత్సాహకంగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ రూ. 50,000/- (యాభై వేల రూపాయలు) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సూచించిన జీవవైవిధ్య వారసత్వ ప్రాంతం పేరిట ఓ జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంది. దీనిపై వచ్చే వడ్డీని తమ ఉద్దేశాలకు దోహదపడే కార్యక్రమాలను నిర్వహించడానికి ఉపయోగించవచ్చు.





# అనుబంధాలు

1-19

**అనుబంధం 1**

గ్రామ పంచాయితీ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా

## గ్రామ పంచాయితీ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు

తీర్మానం సంఖ్య ................................తేదీ ...................................

గ్రామ పంచాయితీ పేరు ....................... మండలం .............................

జిల్లా ...........................................................................................

అధ్యక్షులు శ్రీ/శ్రీమతి ...........................గారి నేతృత్వంలో గ్రామ పంచాయితీ సమావేశం గ్రామ పంచాయతీ కార్యాలయంలో...........(ఉదయం/సాయంత్రం) గంటలకు జరిగింది. సభ్యులందరి అనుమతితో, జీవవైవిధ్య చట్టం 2002 సెక్షన్ 41 (1) తెలంగాణ జీవవైవిధ్య మండలి నిబంధనలు 2009లోని 22వ నిబంధన ప్రకారం మూడు / ఐదు సంవత్సరాల కాలపరిమితికి జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయటమైనది.

### కమిటీ సభ్యుల వివరాలు

| క్ర.సం | పూర్తి పేరు, చిరునామా | వయస్సు | హోదా | సంతకం |
|---|---|---|---|---|
| 1 | | | చైర్మన్ | |
| 2 | | | మహిళా సభ్యులు | |
| 3 | | | మహిళా సభ్యులు | |
| 4 | | | ఎస్.సి/ఎస్.టి సభ్యులు | |
| 5 | | | సభ్యులు | |
| 6 | | | సభ్యులు | |
| 7 | | | కార్యదర్శి | |

*ఆయా రాష్ట్రాలలో జీవవైవిధ్య నిబంధనలు రూపొందిన సంవత్సరాన్ని పేర్కొనాలి

**జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఈ క్రింది వాటికి బాధ్యత వహిస్తుంది:**

1. తమ భౌగోళిక పరిధిలో జీవ వనరుల సంరక్షణ, సుస్థిర వినియోగం.

2. తమ భౌగోళిక పరిధిలో జీవ వనరులను చట్ట వ్యతిరేకంగా పొందకుండా చూడడం.

3. అవసరమైనప్పుడు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు ........... రాష్ట్ర జీవవైవిధ్య మండలికి పలు అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేయటం.

4. తమ భౌగోళిక పరిధిలో జీవ వనరులను చట్టపరంగా వాణిజ్య అవసరాలకు వినియోగించుకుంటే, అందుకు రుసుము విధించడం.

5. జీవ వనరులను ఉపయోగించుకుంటూ, స్థానిక వైద్య, చికిత్సకుల సమాచారాన్ని సేకరించి, నిర్వహించటం.

6. జీవ వనరుల లభ్యత, మంజూరయిన సంప్రదాయిక విజ్ఞానం వివరాలు, వసూలు చేసిన రసుము, పొందిన ప్రయోజనాలు, వాటిని పంచుకున్న విధానం మొదలైన అంశాలతో రిజిస్టర్‌ని నిర్వహించటం.

7. జీవవైవిధ్యాన్ని గ్రంథస్తం చేయడానికి, జీవవైవిధ్యానికి సంబంధించిన సంప్రదాయక విజ్ఞానాన్ని గ్రంథస్థం చేయటం.

8. కాలానుగుణంగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి విధించే నిబంధనల ప్రకారం జీవవైవిధ్య నిధిని నిర్వహించటం, ఉపయోగించటం.

| | |
|---|---|
| **సంతకం** | **సంతకం** |
| **గ్రామ పంచాయతీ అధ్యక్షుడు** | **గ్రామ పంచాయతీ కార్యదర్శి / శాశ్వత సంస్థ సభ్యుడు** |

## అనుబంధం 2

### మండల స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా

### బ్లాకు/తాలుకా/మండలం పంచాయితీ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు

తీర్మానం సంఖ్య............................ తేదీ ........................................

మండల పంచాయితీ పేరు..........................................................

జిల్లా ....................................................................................

అధ్యక్షులు శ్రీ/శ్రీమతి..........................గారి నేతృత్వంలో మండల పంచాయితీ సమావేశం మండల పంచాయతీ కార్యాలయంలో...........(ఉదయం/సాయంత్రం) గంటలకు జరిగింది. సభ్యులందరి అనుమతితో, జీవవైవిధ్య చట్టం 2002 సెక్షన్ 41 (1) తెలంగాణ జీవవైవిధ్య మండల నిబంధనలు 2009లోని 22వ నిబంధన ప్రకారం................మూడు / ఐదు సంవత్సరాల కాలపరిమితికి జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయటమైనది.

**కమిటీ సభ్యుల వివరాలు**

| క్ర.సం | పూర్తి పేరు, చిరునామా | వయస్సు | హోదా | సంతకం |
|---|---|---|---|---|
| 1 | | | చైర్మన్ | |
| 2 | | | మహిళా సభ్యులు | |
| 3 | | | మహిళా సభ్యులు | |
| 4 | | | ఎస్.సి/ఎస్.టి సభ్యులు | |
| 5 | | | సభ్యులు | |
| 6 | | | సభ్యులు | |
| 7 | | | కార్యదర్శి | |

**జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఈ క్రింది వాటికి బాధ్యత వహిస్తుంది:**

1. తమ భౌగోళిక పరిధిలో జీవ వనరుల సంరక్షణ, సుస్థిర వినియోగం.
2. తమ భౌగోళిక పరిధిలో జీవ వనరులను చట్ట వ్యతిరేకంగా పొందకుండా చూడటం.
3. అవసరమైనప్పుడు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు ............ రాష్ట్ర జీవవైవిధ్య మండలికు పలు అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేయటం.
4. తమ భౌగోళిక పరిధిలో జీవ వనరులను చట్టపరంగా వాణిజ్య అవసరాలకు వినియోగించుకుంటే, అందుకు రుసుము విధించడం.
5. జీవ వనరులను ఉపయోగించుకుంటూ, స్థానిక వైద్య, చికిత్సకుల సమాచారాన్ని సేకరించి, నిర్వహించటం.
6. జీవ వనరుల లభ్యత, మంజూరయిన సంప్రదాయిక విజ్ఞానం వివరాలు, వసూలు చేసిన రసుము, పొందిన ప్రయోజనాలు, వాటిని పంచుకున్న విధానం మొదలైన అంశాలతో రిజిస్టర్‌ని నిర్వహించటం.
7. జీవవైవిధ్యాన్ని గ్రంథస్తం చేయడానికి, జీవవైవిధ్యానికి సంబంధించిన సంప్రదాయక విజ్ఞానాన్ని గ్రంథస్థం చేయటం.
8. కాలానుగుణంగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి విధించే నిబంధనల ప్రకారం జీవవైవిధ్య నిధిని నిర్వహించటం, ఉపయోగించటం.

**సంతకం**

**మండల పంచాయతీ అధ్యక్షుడు**

**సంతకం**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి /**

**శాశ్వత సంస్థ సభ్యుడు**

**అనుబంధం 3**

జిల్లా పంచాయితీ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తీర్మానం నమూనా

## జిల్లా పంచాయితీ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు

తీర్మానం సంఖ్య..............................తేదీ .....................................

జిల్లా పంచాయితీ పేరు...........................................................

జిల్లా ............................................................................

అధ్యక్షులు శ్రీ/శ్రీమతి........................గారి నేతృత్వంలో జిల్లా పంచాయితీ సమావేశం జిల్లా పంచాయతీ కార్యాలయంలో..............(ఉదయం/సాయంత్రం) గంటలకు జరిగింది. సభ్యులందరి అనుమతితో, జీవవైవిధ్య చట్టం 2002 సెక్షన్ 41 (1) తెలంగాణ జీవవైవిధ్య మండలి నిబంధనలు 2009లోని 22వ నిబంధన ప్రకారం.................మూడు / ఐదు సంవత్సరాల కాలపరిమితికి జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయటమైనది.

కమిటీ సభ్యుల వివరాలు

